సోమవారం 02-09-2024

# ముందడుగు

సంపుటి: 1, సంచిక: 443 పేజీలు: 4 | ₹6

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

EPAPER.MUNDADUGU.COM

దినపత్రిక

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయోచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com

## భారీ వర్షాలతో తెలంగాణలో 117 గ్రామాలకు

# రాకపోకలు బంద్..!



ముందడుగు, తెలంగాణ:

భారీ వర్షా ల కారణంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. తెలంగాణలోని పలు గ్రామాలకు సంబంధాలు తెగిపోయాయి. ఆయా గ్రామాలకు వెళ్లే రహదారులు కొట్టుకపోవడంతో.. రాకపోకలు నిలిచిపోయాయి. ఇప్పటి వరకు అందిన ప్రాథమిక సమాచారం మేరకు 117 గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయినట్లేనని పంచాయతీ, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ గుర్తించింది. ఆయా గ్రామలకు వెళ్లే రాహదారులు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయి. అత్యధికంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 33 గ్రామాలకు వెళ్లే రహదారులు దెబ్బతినగా.. కరీంనగర్‌లో 20 గ్రామాల రోడ్లు ధ్వంసమయ్యాయి. 20 గ్రామాలకు సంబంధాలు కట్ అయ్యాయి. మహబూబాద్లో 30 గ్రామాలు, ఉమ్మడి మెదక్‌లో 8 గ్రామాలకు, నిజామాబాద్‌లో 7 గ్రామాలకు, నల్గొండలో 4 గ్రామాలకు వెళ్లే రహదారులు కొట్టుకపోయాయి. ఇప్పటి వరకు కింది స్థాయి నుంచి అందిన సమాచారం మేరకు మొత్తం 117 గ్రామాలకు రాకపోకలు పూర్తి స్థాయిలో నిలిచిపోయాయి. చాలా గ్రామాలు నీట మునగడంతో గ్రామాల్లో ఇంటర్నల్ రోడ్ల డామెజ్‌ను అధికారులు అంచనా వేయలేకపోయారు. వర్షా లు తగ్గుముఖం పట్టిన తర్వాత దెబ్బతిన్న గ్రామీణ రోడ్లపై స్పష్టత వస్తుందని రూరల్ ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. అయితే, యుద్ధ ప్రాతిపదికన గ్రామీణ రహదారుల మిగతా 2లో



## వందే భారత్ స్లీపర్‌ని ఆవిష్కరించిన

# రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్..!

ముందడుగు, జాతీయం:

భారతీయ రైల్వేశాఖ ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న వందే భారత్ స్లీపర్ రైలు త్వరలోనే పట్టాలక్కెనున్నది. త్వరలోనే ట్రయల్ రన్ నిర్వహించి ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. ఈ క్రమంలోనే రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బెంగళూరులోని భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్‌లోని ఫెసిలిటీలో వందే భారత్ స్లీపర్ కోచ్ ప్రోటోటైప్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే రైలు ట్రయల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పదిరోజుల పాటు ట్రయల్స్ నిర్వహిస్తామన్నారు. వందే భారత్ చైర్‌కార్ తర్వాత వందే భారత్ స్లీపర్ వెర్షన్‌పై పని చేస్తున్నామన్నారు. రైలు పూర్తిస్థాయిలో సిద్ధమైందని.. భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ ఫెసిలిటీ నుంచి ట్రయల్, టెస్టింగ్ కోసం బయలుదేరుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా స్లీపర్ రైలు కోచ్‌ను పరిశీలించారు. రైలు తయారీలో పాల్గొన్న అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. వచ్చే మూడు నెలల్లో వందే భారత్ స్లీపర్ రైలు ప్రయాణికులకు అందుబాటులోకి వస్తుందని వైష్ణవ్ ప్రకటించారు. మిగతా 2లో



### మైనర్ బాలికపై ల్యాబ్ టెక్నీషియన్ వేధింపులు

మిగతా 2లో



### భారీ వర్షాలతో ఏపీ అతలాకుతలం

మిగతా 2లో



### ప్రజా ఉద్యమాలు తగ్గిపోతున్నాయి

మిగతా 3లో



### తొలి ప్రయారిటీ తెలుగుకే

మిగతా 5లో

## పెండింగ్ కేసుల సంఖ్యను

# తగ్గించేందుకు పక్కా ప్రణాళిక

### సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్




ముందడుగు, జాతీయం:

పెండింగ్ కేసులను తగ్గించేందుకు పక్కా ప్రణాళిక రూపొందించామని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. భారత్ మండపంలో ఆదివారం జరిగిన జిల్లా న్యాయవ్యవస్థ జాతీయ సదస్సులో పాల్గొని ప్రసంగించారు. ప్రణాళికలో మూడు ప్రధాన దశలు ఉన్నాయన్నారు. మిగతా 2లో

## సీఎం రేవంత్ రెడ్డికి అమిత్ షా ఫోన్..

# తక్షణ సాయం చేస్తామని హామీ





ముందడుగు, జాతీయం:

బంగాళా ఖాతంలో అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారడం.. 'అస్నా' తుఫాన్ కారణంగా భారీ వర్షా లతో తెలుగు రాష్ట్రాల్లోని జలాశయాలకు వరద నీరు పోటెత్తుతోంది. మిగతా 2లో

ముందడుగు
సోమవారం, 02-09-2024, హైదరాబాద్

# రాకపోకలు బంద్..!

(మొదటిపేజీ తరువాయి)
పునురుద్ధరణ పనులను చేపట్టాలని పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. వర్షం తగ్గిన తర్వాత అంచనాలు సిద్ధం చేసి దెబ్బతిన్న గ్రామాల మరమ్మతులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. వీలైనంత త్వరగా తాత్కాలిక ప్రాతిపదికనైనా గ్రామీణ రహదారుల మరమ్మతులు చేపట్టి.. పునరుద్ధరణ పనులను పూర్తి చేస్తామని పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ విభాగం ఈఎన్సీగా కనకరత్నం తెలిపారు. వర్షం తగ్గు ముఖం పట్టగానే పనులు ప్రారంభిస్తామన్నారు.

# వందే భారత్ స్లీపర్‌ని ఆవిష్కరించిన రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్..!

(మొదటిపేజీ తరువాయి)
ప్రోటోటైప్ రైలును పరీక్షించిన అనంతరం ఉత్పత్తి ప్రారంభమవుతుందన్నారు. ఉత్పత్తి ప్రారంభమయ్యాక ఒకటిన్నర సంవత్సరాల తర్వాత ప్రతినెలా రెండు నుంచి మూడు రైళ్లను విడుదల చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తాయన్నారు. వందే భారత్ రైలు డిజైన్‌ను నిరంతరం మెరుగు పరుస్తున్నామని.. అనుభవం నుంచి నేర్చుకుంటూ మెరుగులు దిద్దుతున్నామన్నారు. వందే భారత్ స్లీపర్ వెర్షన్ 800 నుంచి 1200 కిలోమీటర్ల సుదూర ప్రాంతాలకు రాత్రిపూట ప్రయాణాల కోసం రైల్వేశాఖ తీర్చిదిద్దింది. ఇందులో 16 కోచ్‌లు ఉంటాయి. ఇందులో 11 ఏసీ త్రీటైర్, నాలుగు ఏసీ టూ టైర్, ఒక ఫస్ట్ క్లాస్ కోచ్ సహా 823 బెర్త్‌లు ఉంటాయి. గంటకు 160 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తుంది. భద్రతతో పాటు, స్లీపర్ వెర్షన్‌లో యూఎస్‌బీ ఛార్జింగ్‌తో కూడిన ఇంటిగ్రేటెడ్ రీడింగ్ లైట్లు, పబ్లిక్ అనౌన్స్‌మెంట్, విజువల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, మాడ్యులర్ ప్యాంట్రీలు, వికలాంగ ప్రయాణికుల కోసం ప్రత్యేక బెర్త్‌లు, టాయిలెట్ తదితర ప్రపంచస్థాయి సౌకర్యాలు ఉండనున్నాయి. మొదటి ఏసీ కోచ్‌లో వేడినీటితో కూడిన షవర్లు సైతం ఉంటాయి. సుదీర్ఘ ప్రయాణాల్లో ప్రయాణీకుల సౌకర్యాన్ని మెరుగుపరచనున్నాయి. మధ్యతరగతి కోసం ఉద్దేశించిన రైలని.. ఛార్జీలు రాజధాని ఎక్స్‌ప్రెస్‌తో సమానంగా ఉంటాయని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వందే భారత్ స్లీపర్ రైళ్లు సౌకర్యవంతమైన, సరసమైన ప్రయాణ అనుభవాన్ని అందించడమే రైల్వేశాఖ లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు.

# పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించేందుకు పక్కా ప్రణాళిక

## సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్

(మొదటిపేజీ తరువాయి)
తొలి దశలో జిల్లాస్థాయిలో కేసుల నిర్వహణకు కమిటీలను ఏర్పాటు చేస్తారన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులు, రికార్డుల స్థితిగతులను కమిటీలు పరిశీలిస్తాయన్నారు. రెండో దశలో పది నుంచి 30 ఏళ్లకుపైగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరిస్తారని.. మూడో దశలో పదేళ్లకుపైగా ఉన్న కేసులను జనవరి 2025 నుంచి జూన్ 2025 వరకు విచారిస్తారన్నారు. సాంకేతిక, డేటా నిర్వహణ వ్యవస్థలు అవసరమన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించడానికి ఇతర చర్యలు, వివాదాలను పరిష్కరించడానికి చొరవ తీసుకోనున్నట్లు తెలిపారు. ఇటీవల సుప్రీంకోర్టు తొలిసారిగా జాతీయ లోక్ అదాలత్‌లను నిర్వహించి.. ఇందులో వెయ్యి కంటే ఎక్కువ కేసులను పరిష్కరించింది. సీజేఐ మాట్లాడుతూ జిల్లా కోర్టుల్లో కేవలం 6.7శాతం మౌలిక సదుపాయాలు మాత్రమే స్నేహపూర్వకంగా ఉన్న పరిస్థితిని మార్చాలని చెప్పింది. కోర్టుల్లో మౌలిక వసతులు, వైద్య సదుపాయాలు తదితరాలను ఆడిట్ చేయడంతోపాటు ఈ-సేవా కేంద్రాలు, వీడియో కాన్ఫరెన్స్ పరికరాల వినియోగాన్ని పెంచామన్నారు. మన కోర్టులు సమాజంలోని అన్ని వర్గాల వారికి, ముఖ్యంగా మహిళలు, వికలాంగులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర బలహీన వర్గాలకు సురక్షితంగా, స్నేహపూర్వకంగా ఉండేలా చూసుకోవాలన్నారు. న్యాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యానికి తల్లి పిలుస్తారన్నారు. సుప్రీంకోర్టు 75వ వార్షికోత్సవం మనకు గర్వకారణమని.. నేడు న్యాయవ్యవస్థలో వివిధ స్థాయిలలో పనిచేస్తున్న గొప్ప వ్యక్తులందరికీ ఒకే ఒక లక్ష్యం ఉందన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి అమిత్ షా ఫోన్..

# తక్షణ సాయం చేస్తామని హామీ

(మొదటిపేజీ తరువాయి)
ఇప్పటికే పలుచోట్ల కొందరు గల్లంతయ్యారు. వరద నీరు ఇండ్లలోకి రావడంతో పాటు పలు చోట్ల రోడ్డులు తెగిపోవడం వంటి సంఘటనలు భయపెడుతున్నాయి. దాంతో, రెండు రాష్ట్రాల్లోని పరిస్థితిపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆరా తీశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులకు ఆయన ఫోన్ చేశారు. తక్షణమే అవసరమైన సాయం అందిస్తామని ఆయన ఇద్దరు సీఎంలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణలో ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా చర్యలు తీసుకుంటున్నామని రేవంత్ రెడ్డి షాకు వివరించారు.

ఎడతెరిపి లేని వాన కారణంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. శనివారం నుంచి కురుస్తున్న భారీ వర్షా ల కారణంగా తెలంగాణలో పలు జిల్లాలు జలమయం అయ్యాయి. ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, సూర్యాపేట జిల్లాల్లో కుండపోత దెబ్బకు రోడ్లు దెబ్బతిన్నాయి. పలుచోట్ల జనాలు నీళ్ల మధ్యలో చిక్కుకొన్నారు. ఇక మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో 43.8 సెంటీ మీటర్ల వాన పడింది.

### సెప్టెంబర్ 2న సెలవు

కేసముద్రం రైల్వే స్టేషన్ సమీపంలో పట్టాలు కింది రాళ్లు తొలగి రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. వరంగల్‌లో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. దాంతో, జన జీవనం స్తంభించి పోయింది. వర్షా ల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులతో మంత్రులు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ పరిస్థితిని అంచనా వేస్తున్నారు. మరో రెండు రోజులపైనే వర్ష సూచన ఉండడంతో తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు ప్రభుత్వం సెప్టెంబర్ 2 సెలవు దినంగా ప్రకటించిన విషయం తెలిసిందే.

# మైనర్ బాలికపై ల్యాబ్ టెక్నీషియన్ వేధింపులు

ముందడుగు, జాతీయం:
బెంగాల్‌లోని హౌరాలో ఓ ల్యాబ్ టెక్నీషియన్ అత్యంత నీచానికి తెగబడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, 13 ఏళ్ల బాలిక ఓ దవాఖానలో నిమోనియాకు చికిత్స పొందుతున్నది. ఆమెను శనివారం రాత్రి సీటీ స్కాన్ కోసం తీసుకెళ్లగా ఆ ల్యాబ్ టెక్నీషియన్ ఆమెపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. నిందితుడు ఈ దవాఖానలో కాంట్రాక్టుపై ఉద్యోగం చేస్తున్నాడు. బాలిక తల్లి ఫిర్యాదుతో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు.








# భారీ వర్షాలతో ఏపీ అతలాకుతలం

ముందడుగు, ఆంధ్రప్రదేశ్:
రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షా లతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అతలాకుతలమైంది. 14 నియోజకవర్గాల్లో 20 సెం.మీ. కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. 9 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. ప్రకాశం బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ముంపు బారిన పడిన 294 గ్రామాలకు చెందిన 13,227 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. పోలీస్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు 600 మందిని రక్షించాయి. బాధితులకు 25 కిలోల బియ్యం, ఒక్కో కిలో చొప్పన నిత్యావసరాలను ఇస్తున్నామని, మత్స్యకారులు, చేనేతలకు అదనంగా 50 కిలోల బియ్యం ఇస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. వర్షా ల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సినీ నటుడు చిరంజీవి కోరారు.

# ట్రాఫిక్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేస్తే 50 వేలు



ముందడుగు, న్యూఢిల్లీ:
ఢిల్లీలో ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపర్చడంతోపాటు ట్రాఫిక్ ఉల్లంఘనలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు సరికొత్త పథకం ప్రకటించారు. ట్రాఫిక్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేసినవారికి రూ.50 వేలు నజరానాగా ఇవ్వనున్నట్టు తెలిపారు. సెప్టెంబర్ 1 నుంచే ఇది అందుబాటులోకి వచ్చింది. ఇందుకోసం 'ట్రాఫిక్ ప్రహరీ' యాప్‌లో ట్రాఫిక్ ఉల్లంఘనల ఫొటోలు, వీడియోలు, వాహనం రిజిస్ట్రేషన్ నంబర్ తదితర సమగ్ర వివరాలు అప్‌లోడ్ చేయాలి.

ముందడుగు
సోమవారం, 02-09-2024, హైదరాబాద్




## ఆగస్టులో జీఎస్టీ వసూళ్లు
# 1.75 లక్షల కోట్లు

ముందడుగు, జాతీయం:
వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు ఆగస్టు నెలలో రూ.1.75 లక్షల కోట్లుగా ఉందని కేంద్రం ఆదివారం ప్రకటించింది. గత ఏడాది ఆగస్టుతో పోల్చుకుంటే వసూళ్లు 10 శాతం ఎక్కువగా ఉన్నాయని తెలిపింది. దేశీయ లావాదేవీల ద్వారా స్థూల జీఎస్టీ ఆదాయం 9.2 శాతం పెరిగి, రూ.1.25 లక్షల కోట్లకు చేరినట్లు, దిగుమతులపై పన్ను ఆదాయం 12.1 శాతం పెరిగి రూ.49,976 కోట్లకు చేరినట్లు వివరించింది. ఆగస్టులో రిఫండ్స్ రూ.24,460 కోట్లు అని, ఇది గత ఏడాది కన్నా 38 శాతం ఎక్కువ అని తెలిపింది. రిఫండ్స్‌ను సర్దుబాటు తర్వాత నికర జీఎస్టీ రెవెన్యూ రూ.1.5 లక్షల కోట్లు అని వివరించింది.

# రాత్రి విధుల్లో ఉన్న నర్సుపై వేధింపులు
## బెంగాల్‌లో మరో దారుణ ఘటన

ముందడుగు, కోల్‌కతా :
ఆర్‌జీ కర్ దవాఖానలో పీజీటీ వైద్యురాలిపై హత్యాచారం యావత్తు దేశాన్ని కుదిపేస్తున్న తరుణంలో పశ్చిమ బెంగాల్‌లో మరో దుర్ఘటన జరిగింది. బీర్‌భూమ్‌లోని ఇలంబజార్ ఆరోగ్య కేంద్రంలో విధి నిర్వహణలో ఉన్న నర్స్‌పై రోగి దాడికి పాల్పడ్డాడు. బాధితురాలి కథనం ప్రకారం, ఆమె ఈ దవాఖానలోని ఎమర్జెన్సీ వార్డులో శనివారం రాత్రి సేవలందిస్తున్నారు. డాక్టర్ సూచనల మేరకు ఓ రోగికి స్లైన్ పెట్టేందుకు వెళ్లారు.

ఆమె ఆ రోగికి స్లైన్ పెడుతుండగా, ఆయన ఆమె ప్రైవేట్ పార్ట్స్‌ను అనుచితంగా తాకాడు. మాటలతో దూషించాడు. ఆ సమయంలో ఆయన కుటుంబ సభ్యులు అక్కడే ఉన్నప్పటికీ, ఆయనను నిలువరించే ప్రయత్నం



చేయలేదు. భద్రత లేకపోవడం వల్లే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన గురించి తెలుసుకున్న దవాఖాన అధికారులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు.

## రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో విషాదం..
# 11 మంది మృతి



ముందడుగు, రాంచీ:
జార్ఖండ్‌లో ఎక్సైజ్ కానిస్టేబుల్ నియామకాల తీరు వివాదాస్పదంగా మారింది. శారీరక దారుఢ్య పరీక్షకు హాజరైన అభ్యర్థుల్లో పలువురు ప్రాణాలు కోల్పోవటం తీవ్ర కలకలం రేపింది. ఆగస్టు 22 నుంచి 30 వరకు వివిధ కేంద్రాల్లో నిర్వహించిన టెస్ట్‌ల్లో 11 మంది అభ్యర్థులు చనిపోయారని జార్ఖండ్ పోలీస్ శాఖ ఆదివారం ప్రకటించింది. మరణాలపై దర్యాప్తు చేపట్టామని ఉన్నతాధికారి అమోల్ వీ హోమ్కార్ తెలిపారు. ప్రభుత్వం సరైన చర్యలు చేపట్టనందువల్లే పలువురు అభ్యర్థులు ప్రాణాలు కోల్పోయారని విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.




# వడోదరలో వరదలు
# జనావాసాల్లోకి మొసళ్లు

ముందడుగు, వడోదర:
గుజరాత్‌లోని వడోదరలో గత నెల 27-29 మధ్య కురిసిన భారీ వర్షా ల వల్ల మొసళ్లు జనావాసాల్లోకి కొట్టుకొచ్చాయి. విశ్వమిత్రి నది నీటి మట్టం పెరుగుతుండటంతో ఇవి బయటకు వచ్చేశాయి. అటవీ శాఖాధికారులు 24 మొసళ్లను పట్టుకున్నారు. విశ్వమిత్రి నదిలో దాదాపు 440 మొసళ్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

అజ్వా ఆనకట్ట నుంచి నీటిని విడుదల చేయడంతో కొన్ని మొసళ్లు బయటకు వచ్చాయని వడోదర రేంజ్ అటవీ శాఖాధికారి కరణ్‌సింహ్ రాజ్‌పుత్ చెప్పారు. తాము పట్టుకున్న మొసళ్లలో అతి చిన్నదాని పొడవు రెండు అడుగులు అని, అతి పెద్దదాని పొడవు 14 అడుగులు అని వివరించారు. నీటి మట్టం తగ్గిన తర్వాత వీటిని తిరిగి నదిలో వదిలిపెడతామని చెప్పారు.

## మణిపూర్‌లో
# మళ్లీ హింస
### ఇద్దరి మృతి, 9 మందికి గాయాలు



ముందడుగు, ఇంఫాల్:
మణిపూర్‌లో మళ్లీ హింస రేగింది. పశ్చిమ ఇంఫాల్ జిల్లాలో అనుమానిత కుకీ తీవ్రవాదులు ఆదివారం జరిపిన డ్రోన్, తుపాకీ, బాంబు దాడుల్లో ఓ మహిళ సహా ఇద్దరు మరణించారు. గాయపడిన తొమ్మిది మందిని దవాఖానకు తరలించారు. తీవ్రవాదులు కొండలపై నుంచి లోయలోకి విచక్షణారహితంగా కాల్పులు జరిపారని పోలీసులు తెలిపారు. ఈ సంఘటనలో కొన్ని ఇళ్లు కూడా దెబ్బతిన్నాయని చెప్పారు. అనుకోకుండా జరిగిన ఈ ఘటనతో గ్రామస్థులంతా సురక్షిత ప్రాంతానికి పరుగులు తీశారని పేర్కొన్నారు.

ముందడుగు
సోమవారం,
02-09-2024,
హైదరాబాద్

# ప్రజా ఉద్యమాలు తగ్గిపోతున్నాయి

## కళ్లముందు జరుగుతున్న అవినీతిని ప్రశ్నించండి

### యూత్ ఫర్ యాంటీ కరప్షన్ నిజాయితీ అధికారుల సత్కారం

**మాజీ సిబిఐ జెడి లక్ష్మినారాయణ, ఆకునూరి మురళి, ఆర్పీ పట్నాయక్**

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాలలో గత పధ్నాలుగు సంవత్సరాలుగా సమాజంలో అవినీతి రహిత సమాజంగా పనిచేస్తున్న యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ప్రభుత్వ శాఖలలో పనిచేసిన, పనిచేస్తున్న నిజాయితీ అధికారుల ఆత్మీయ సత్కారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అదివారం హైదరాబాద్ బేగంపేట హరితప్లాజాలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ పౌండర్ రాజేంద్ర పల్నాటి అధ్యక్షత వహించగా సిబిఐ మాజీ జెడి లక్ష్మినారాయణ, మాజీ ఐఎఎస్ ఆకునూరి మురళి, ప్రముఖ సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్, చంచల్ గూడ జైలు సూపరిండెంటెంట్ శివకుమార్, మాజీ ఎమ్మెల్యే బక్కిని నర్సింహులు హజరయ్యారు.






### బక్కని నర్సింహులు, మాజీ ఎమ్మెల్యే

గత కొన్ని ఏళ్లుగా ఈ సంస్థ ఎన్నో కార్యక్రమాలు చేస్తోంది.. వీరు చేసే కార్యక్రమాలను చూసి తనకు అవకాశం ఉన్నప్పడల్లా వస్తూ వారిని ప్రోత్సహిస్తున్నాను. ఈ రోజు నిజాయితీ అధికారుల సత్కారం కార్యక్రమం చేయడం చాలా మంచి పరిణామం. చెడు చేసిన వారికి శిక్ష ఉండాలి, మంచి చేసిన వారికి గుర్తింపు ఉండాలి. ఆ దిశగా పనిచేస్తూ మంచి మార్పు కోసం ముందుకు పోతున్న యూత్ ఫర్ యాంటీ కరప్షన్ బృందాన్ని అభినందిస్తున్నాను. ఈ రోజు సన్మానం పొందిన అధికారులను ప్రశంసిస్తూ , మంచి సమాజం కోసం యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థతో ముందడుగు వేద్దాం..

### 10 నిజాయితీ అధికారులకు సత్కారం..

తెలంగాణ అగ్రికల్చర్ మాజీ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రవీణ్ రావు, జస్వంత్ కుమార్ అర్ అండ్ బి చీఫ్, ఎ. నాగేంద్ర రిటైర్డ్ జాయింట్ కలెక్టర్, డా. రామకిషన్ సూపరిండెంట్ జనరల్ ఆసుపత్రి మహబూబ్ నగర్, బుట్ల కరుణ అగ్రికల్చర్ ఏఓ, అమ్రేష్ కుమార్ రిటైర్ట్ ఏడీఏ, వై. శ్రీనివాస్ రావు, రిటైర్డ్ అసిస్టెంట్ సర్జన్ వెటర్నరీ డిపార్ట్ మెంట్, అశోక్ ఏడీఈ ఎలక్ట్రిసిటీ, జివిఎస్ ప్రసాద్ సెక్షన్ ఆఫీసర్ వినియోగదారుల పోరం సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా. స్రవంతి, డా. స్నిగ్ధ, లక్ష్మికళ, మీడియా కార్యదర్శి జయరాం, కొమటి రమేష్ బాబు, కొన్నె దేవేందర్, జి. హరిప్రకాశ్, వరికుప్పల గంగాధర్, బత్తిని రాజేశ్, చింతల రమేశ్, ఎం. విక్రమ్, సిహెచ్ ప్రేమ్, కొక్కుల ప్రశాంత్, సూర రాజేందర్, నాగేంద్ర, నియామత్ బాషా, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.



### ఆకునూరి మురళి ప్రసంగం

సమాజంలో అవినీతి జరుగుతుందని ప్రతి ఒక్కరి అంటుంటారు. కాని కళ్లముందు జరుగుతున్న అవినీతిని ప్రశ్నించడానికి మాత్రం ఎవరూ ముందుకు రావడం లేదు. ముందుగా కనబడిన అవినీతిని ప్రశ్నించండి. మంచిగా పనిచేస్తే రివార్డు ఇవ్వండి, తప్పు చేస్తే శిక్షించండి. ప్రభుత్వాలు ప్రతి సమాచారం ప్రజలకు అందుబాటులో ఉండాలి. మనకు తెలిసిన సమాచారం చెప్పడానికి వెనకడుగు వేద్దాం. మనకెందుకులే అనుకుంటారు. ఆ ఆలోచన మానుకొండి. ఇప్పడు దేశాన్ని మార్చడానికి 60సంవత్సరాలు యువకులు ముందుకు రావాలన్నారు. సమాజంలో మార్పు వచ్చే ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వాలు కూడా చేయాలన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు.



### మాజీ సిబిఐ జెడీ లక్ష్మినారాయణ ప్రసంగం

వాళ్ల అమ్మనాన్నలు, గురువుల సత్కారం. రాజకీయాలు బాగుపడితే సమాజం బాగుపడుతోంది. ఎన్నికల సంస్కరణ, రాజకీయ సంస్కరణలు తీసుకురావాలి. అప్పడే అవినీతి నిర్మూలించవచ్చు. రాజకీయ ప్రక్షాళన కావాలి, ప్రజల ఆలోచన విధానం మార్చాలి. అధికారి ప్రవర్తన ఏలా ఉందో ప్రజలు చెప్పాలి. టెక్నాలజీని ఉపయోగించి బయటికి రావాలి. ప్రజా ఉద్యమాలను తీసుకొచ్చే వ్యక్తులు తగ్గిపోతున్నారు. ఉద్యోగుల ఎంపికలో రాజకీయ పైరవీలకు తావివ్వకుండా పారదర్శకంగా జరగాలి. నిజాయితీ అధికారులు మీ మీ పరిధిలో గొప్ప ప్రయత్నం చేశారు. నిజాయితీ అధికారుల సంతతి పెరగాలి. నిజాయితీ అనేది స్కూల్, ఇల్లు, దేవాలయంలో పెరగాలి.

### శివకుమార్, చంచల్‌గూడ జైలు సూపరిండెంటెంట్..

నిజాయితీ పరులు ఆత్మీయ సత్కారం మంచి కార్యక్రమం. మంచి సమాజం ఏర్పడాలంటే మంచి వ్యక్తులు కావాలి.. మంచి వ్యక్తులకు గుర్తింపు ఉండాలి.. ఆ గుర్తింపు యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఇస్తోంది. సంస్థ చేస్తున్న కార్యక్రమాలు ఆలోచించే విధంగా, వినూత్నంగా ఉన్నాయి.. సత్కారం పొందిన అధికారులందరిని నా ధన్యవాదాలు..

### ఆర్పీ పట్నాయక్, సంగీత దర్శకుడు..



గతంలో ఒకసారి ఇలాంటి కార్యక్రమం నిర్వహించారు. మళ్లీ ఇప్పడు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ శాఖల్లో ఎక్కడ నిజాయితీ పరులు ఉన్నారో వెతకడం కూడా చాలా కష్టమైన పని, ఎందుకంటే చాలా మంది తప్పులు చేస్తూనే, నిజాయితీగా ఉన్నట్టు నటిస్తారు. ప్రభుత్వాలు ఇచ్చే అవార్డులలో చాలా మంది అవార్డు తీసుకుంటారు, కొన్ని రోజులకే లంచం తీసుకుంటే పట్టుబడిన సంధర్భాలు ఉన్నాయి.. మీ అందరిని వెతకడం కోసం మా సంస్థ పెద్ద ప్రయోగమే చేసినట్లు తెలుస్తోంది.. ఇప్పటి సమాజంలో నిజాయితీగా గుర్తింపు తగ్గిపోతుంది. ఆ గుర్తింపు యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఇవ్వడం చాలా గర్వకారణం.. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం సాగుతూ ఉండాలి..

### రాజేంద్ర పల్నాటి, పౌండర్, యూత్ ఫర్ యాంటీ కరప్షన్..




సమాజంలో ఒక మంచి మార్పు కోసం యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఎప్పడు ముందే ఉంటుంది. గతంలో నిజాయితీగా పనిచేసిన రాజకీయనాయకులను, నిజాయితీగా గ్రామ అభివృద్ధికి కోసం పనిచేసిన సర్పంచులను సత్కరించాం. నిజాయితీకి గుర్తింపు ఇచ్చినప్పడే మెరుగైన సమాజం ఏర్పడుతుందని ఆలోచనతో సంస్థ ముందుకు నడుస్తోంది.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గత మూడు, నాలుగు నెలల నుంచి నీతిగా, నిజాయితీగా పనిచేసిన అధికారుల వివరాలను సేకరించాం వారిని ఆత్మీయ సత్కారం పేరుతో సన్మానించాం. అధికారులుగా పనిచేసిన వారు, ఇప్పటికి పనిచేస్తున్నవారిని మొత్తం 16మందిని ఎంపిక చేశామన్నారు. నిజాయితీ అధికారులు, నాయకులు, సర్పంచుల కార్యక్రమం ప్రతి సంవత్సరం కొనసాగుతోంది.

ముందడుగు
సోమవారం, 02-09-2024, హైదరాబాద్

# వాటిని చూసి మా అత్తామామ పారిపోతారు

రీసెంట్‌గా ఓ ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న కంగనారనౌత్‌కు 'పెళ్లెప్పుడు చేసుకుంటున్నారు? ఒకవేళ చేసుకుంటే నటుడ్ని చేసుకుంటారా? రాజకీయ నాయకుడ్ని చేసుకుంటారా? అనే ప్రశ్న ఎదురైంది. దానిపై తనదైన శైలిలో స్పందించింది కంగనా. 'పెళ్లంటే ప్రత్యేకమైన ద్వేషం ఏమీలేదు. మనిషి అన్న తర్వాత తోడు అవసరం. లెగసీ కొనసాగాలంటే పిల్లలు అవసరం. అందుకే పెళ్లి తప్పకుండా చేసుకోవాల్సిందే. అయితే.. నా మాట తీరువల్లో లేక ముక్కుసూటి తనం వల్లో నాపై నెగటివ్ ప్రచారం జరిగింది. దాంతో కొంతవరకూ అపఖ్యాతి పాలయ్యా. వీటికి తోడు కోర్టు కేసులు. అందుకే.. పెళ్లికి దూరంగా ఉంటున్నా. ఒకవేళ చేసుకున్న తర్వాత కోర్టు నుంచి సమన్లు వస్తే.. వాటిని చూసి మా అత్తామామ పారిపోతారు..' అంటూ పకపకా నవ్వేసింది కంగనారనౌత్. ఆమె స్వీయ దర్శకత్వంలో రూపొందించిన ఇందిరాగాంధీ బయోపిక్ 'ఎమర్జెన్సీ' త్వరలో విడుదల కానున్న విషయం తెలిసిందే.





# తొలి ప్రయారిటీ తెలుగుకే

త్రిష నటించిన సూపర్‌హిట్ వెబ్ సిరీస్ 'బృందా'లో త్రిష చెల్లెలు 'చుట్కీ'గా అందరి దృష్టినీ ఆకర్షించింది నటి యష్నా. నటనకు అవకాశం ఉన్న పాత్ర కావడంతో ఆడియన్స్‌కి బాగా రిజిస్టర్ అయ్యింది యష్నా. ఈ సిరీస్ కంటే ముందే నాగార్జున 'బంగార్రాజు'లో కూడా నాగచైతన్య కాంబినేషన్‌లో మంచి పాత్ర పోషించింది. ఆకర్షణీయమైన రూపం, అభినయ సామర్థ్యం యష్నాకు వరాలు. 'బృందా' సిరీస్ తర్వాత ఈ తెలుగమ్మాయికి తెలుగుతోపాటు తమిళ, మలయాళ, కన్నడ భాషల నుంచి కూడా అవకాశాలు వస్తున్నాయి. కానీ తన తొలి ప్రయారిటీ తెలుగు సినిమాకే అని చెపుతున్నది యష్నా. త్వరలో మరికొన్ని సినిమాల్లో ఈ తెలుగుఅందం తళుక్కున మెరవనున్నది.